
వైద్యులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ముమ్మారెడ్డి ప్రేమకుమార్

డాక్టర్స్ డే వేడుకలు


ఆర్‌ఎంపీలను సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

కూకట్‌పల్లి: డాక్టర్స్ డే పురస్కరించుకొని కేపీహెచ్‌బీ 5వ ఫేజు వద్ద లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్స్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే లయన్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్, ప్రత్యేక అతిథిగా లయన్ కోటేశ్వరరావులు పాల్గొన్నారు. వైద్యవృత్తిలో ఎన్నో సేవలు అందించిన డాక్టర్ ఎం. మల్లేశ్వరరావు, డాక్టర్ పి. రఘుపతి, డాక్టర్ హెచ్. సూర్యప్రకాష్, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ఎం. తేజశ్రీలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఎం. అనిల్‌కుమార్, అనిల్‌కుమార్ రెడ్డి, ఎస్ చెన్నారెడ్డి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్‌ఎంపీలకు సన్మానం...**

మూసాపేట: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మూసాపేట, జనతానగర్‌లలో అత్యవసర సమయాల్లో ఎంతో మందికి ప్రథమ చికిత్స చేసి ప్రాణాలు కాపాడుతున్న ఆర్‌ఎంపీలను మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఈశ్వర్, బి.ప్రసాద్, సీతారాం, వేణుగోపాల్, డిల్లేశ్వర్‌రావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

◆ **మౌంట్ లిటేర పాఠశాలలో డాక్టర్స్ డే..**

మూసాపేట: మూసాపేట, ప్రగతినగర్‌లోని కిడ్జి మౌంట్ లిటేర స్కూలులో సోమవారం డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీవాణి మాట్లాడుతూ.. ప్రజలను కాపాడే కనిపించే దైవం డాక్టర్ అని తెలిపారు. విద్యార్థులకు డాక్టర్స్ గురించి, వారి గొప్పతనం గురించి వివరించామని తెలిపారు.

◆ **శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్‌లో డాక్టర్స్‌డే వేడుకలు ....**

కేపీహెచ్‌బీకాలనీ: వైద్యుడు అంటే 24 గంటలు వైద్య వృత్తిలో ఉంటూ ఒక నిండు ప్రాణాన్ని కాపాడే వారినే డాక్టర్ అంటారని శ్రీమీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ ఎండీ డా. శివారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నిజాంపేట్ కేఎస్ఆర్ కాలనీలోని ఆస్పత్రిలో డాక్టర్స్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్థోపెడిక్ డా. బి. రమేష్, జనరల్ ఫిజిషియన్ డా. అఖిలేష్‌కుమార్, అడ్మిన్ డాక్టర్ దీప్తి హాజరై వైద్యులు, సిబ్బందికి మెమెంటోలో అందిజేశారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు.


డాక్టర్స్ డే వేడుకల్లో పాల్గొన్న కిడ్జి మౌంట్ లిటేర పాఠశాల విద్యార్థులు


శ్రీమీనాక్షి గ్లోబల్ ఆసుపత్రిలో రక్తదానం చేస్తున్న యువకులు

పైపు పగిలిపాయె.. నీరు రోడ్డుపాలాయె.!

● వారం రోజులుగా వృథాగా పోతున్న తాగునీరు ● పట్టించుకోని అధికారులు ● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు


మానస సరోవర్ హైట్స్, సాయిసాగర్ వద్ద పగిలిపోయిన తాగునీటి పైపులైన్


పగిలిపోయిన పైపులైన్ నుంచి నీటిని పట్టుకుంటున్న స్థానికులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో నాలా బ్రిడ్జ్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా జేసీబీతో తవ్వకాలు జరుపుతున్నారు. ఈ క్రమంలో 3 ఇంచ్‌ల తాగునీటి పైపులైన్ పగిలిపోయింది. అప్పటి నుంచి తాగునీరు వృథాగా పోతోంది. ఈ విషయాన్ని స్థానికులు వాటర్ వర్క్స్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. అయినా వారు పట్టించుకోవడం లేదు. దీంతో వారం రోజులుగా తాగునీరు రోడ్డు పాలవుతోంది.

◆ **అధికారులు నిర్లక్ష్యమే కారణం..**

ఇటీవల కాలంలో వాటర్ వర్క్స్ అధికారుల నిర్లక్ష్యం పతాక స్థాయికి చేరుకుంది. దీంతో తాగునీరు విపరీతంగా వృథా అవుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ మధ్య డివిజన్‌లో ఎటు చూసినా తాగునీటి పైప్‌లైన్లకు లీకేజీలు ఏర్పడి నీరు వృథాగా పోతోంది. వాటర్ వర్క్స్ మేనేజర్ పనితీరు అంతంత మాత్రంగానే ఉండటంతో పర్యవేక్షణ కరువై నీటి వృథా జరుగుతోంది.

◆ **మరోవైపు మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లుతున్నా..**

డివిజన్‌లో ఎక్కడ చూసినా మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లుతున్న వాటికి మరమ్మతులు చేయడం లేదని అంటున్నారు. మ్యాన్‌హోళ్లు కుంగిపోయి ప్రమాదకరంగా మారి మురుగు పొంగిపొర్లుతున్న స్పందించకపోవడంతో రోడ్లన్నీ మురికి కూపంగా తయారవుతున్నాయి.

◆ **తూతూమంత్రంగా చర్యలు**

అంజయ్యనగర్, హస్మత్‌పేట, ముస్లిం బస్తీ, ఓల్డ్‌బోయిన్‌పల్లి, భవానీనగర్, సమతానగర్, అలీ కాంప్లెక్స్, సత్యసాయికాలనీ, శాంతినికేతన్ కాలనీ ఇలా చెప్పుకుంటూ వెళ్తే ప్రతి ప్రాంతంలో ఏదో ఒక చోట మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లుతున్నా వాటర్ వర్క్స్ సిబ్బంది మాత్రం తూతూమంత్రంగా చర్యలు చేపట్టి వదిలేస్తున్నారు. దీంతో రహదారులు మురికిమయంగా మారాయి.

◆ **అధికారులు ఇప్పటికైనా స్పందించాలి..**

ఇప్పటికైన అధికారులు స్పందించి తాగునీరు వృథా కాకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పగిలిపోయిన మంచినీటి పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఇన్‌స్పెక్టర్‌కు శుభాకాంక్షలు



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న ముత్తును సోమవారం సీనియర్ నాయకులు మాచర్ల భద్రయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి. సంజీవ్‌రావు, బీసీ దళ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ మహేష్, రవిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

గుర్రపు డెక్క తొలగింపు

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మ చెరువులో గుర్రపుడెక్క పెరిగడంతో దోమల బెడద ఎక్కువ అయ్యిందని స్థానికులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన సోమవారం ఎంటమాలజీ సిబ్బందితో కలిసి చెరువులో పెరుగుతున్న గుర్రపుడెక్కను యంత్రం సహాయంతో తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దోమల నివారణలో భాగంగా ఎల్లమ్మ చెరువులో ఉన్న గుర్రపు డెక్కను తొలగిస్తామన్నారు. గుర్రపు డెక్కతో వల్ల దోమల వ్యాప్తి విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రజలు కూడా తమవంతు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, బాలస్వామి, రాజుగౌడ్, ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.


గుర్రపుడెక్కను తొలగిస్తున్న ఎంటమాలజీ సిబ్బందితో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

జేఎన్‌టీయూ రెక్టార్ డా. కె.విజయకుమార్‌రెడ్డి


జేఎన్‌టీయూలో పలు విభాగాలను తనిఖీ చేసిన జేఎన్‌టీయూ అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూలో సోమవారం రెక్టార్ డాక్టర్ కె. విజయకుమార్‌రెడ్డి, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. జి.వి. నర్సింహారెడ్డి పర్యటించారు. ఇంజనీరింగ్ సెల్ విభాగంలోని ఇంజినీర్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్ సిబ్బంది, ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. క్యాంపస్‌లోని క్యాంటీన్‌లో పూర్తిస్థాయిలో పరిశుభ్రమైన వంటలు, టిఫిన్స్ ఉండాలని క్యాంటిన్ మేనేజర్, సిబ్బందికి తెలిపారు. ఎక్కడపడితే అక్కడ టీకప్పులు, వాటర్‌బాటల్స్, పేపర్ ప్లేట్స్ వేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో పరిసరాలు శుభ్రంగా లేకపోవటంతో అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఇంజినీరింగ్ సెల్ వారు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. క్యాంపస్ మొత్తం పరిశీలన చేసి ఎక్కడ ఏ విధమైన పరిశుభ్రత చర్యలు తీసుకోవాలో ఆయా అధికారులకు సూచించామన్నారు.

ధర్మారెడ్డికాలనీ ఫేజ్-2 అధ్యక్షుడిగా నరసింహారెడ్డి

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ డివిజన్ ధర్మారెడ్డికాలనీ ఫేజ్-2 కాలనీ సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడిగా మున్నంగి నరసింహారెడ్డిని 2024 నుంచి 2026 జులై వరకు తిరిగి ఎన్నుకున్నారు. అదే విధంగా కోశాధికారిగా చీకోటి దయాకర్‌గుప్త, జనరల్ సెక్రటరీగా ఆర్.వెంగళ్‌రెడ్డి, గౌరవాధ్యక్షులుగా బొంపల్లి మధుసూదన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడిని కాలనీ వాసులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా సురభి రవీందర్‌రావు జన్మదిన వేడుకలు


సురభి రవీందర్‌రావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

ఆల్విన్‌కాలనీ: ఎస్‌ఎస్‌డీ గ్రామర్ హైస్కూల్ వ్యవస్థాపకులు, బీజేపీ సీనియర్ నాయకులు సురభి రవీందర్‌రావు జన్మదిన వేడుకలు సోమవారం హైస్కూల్‌లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, రాష్ట్ర నాయకులు నరేష్‌లు పాల్గొని సురభి రవీందర్‌రావును సన్మానించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్రవంతి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కుమార్‌యాదవ్, స్రవంతి, మణిభూషణ్, అక్కినపల్లి సాయి, డి.నర్సింగ్, కమలాకర్‌రెడ్డి, గోపాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఫతేనగర్ డివిజన్ సమస్యలను పరిష్కరిస్తాం

కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్


దీన్‌దయాల్ నగర్‌లో పనులను పరిశీలిస్తున్న బండి రమేష్, కాంగ్రెస్ నాయకులు

బాలానగర్: స్థానిక నాయకులు అధికారుల సహాయ సహకారాలతో నియోజకవర్గ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. సోమవారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీన్‌దయాల్ నగర్‌లో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. బస్తీలో నెలకొన్న సమస్యలను నాయకులు ఆయన దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ పాఠశాలలో ఆయా మాత్రమే ఉందని టీచర్ లేకపోవటంతో చిన్నారులకు ఇబ్బందికరంగా ఉందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా టాయిలెట్స్, కరెంటు కూడా లేదని అసోసియేషన్ సభ్యులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు.

◆ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ రెవెన్యూ వాటర్ వర్క్స్ అధికారులు సమస్యల పరిష్కారంలో సత్వరమే స్పందించడం తమకు సానుకూల అంశం అన్నారు. పెన్షన్లు, జీరో కరెంటు బిల్లుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. అలాంటి పరిస్థితుల్లో నాయకుల పోరాటంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, కె. రమేష్, లక్ష్మణ్, బాకీ, మాదురి, రాము తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌కు సన్మానం


ఆలయానికి శ్లాబ్ వేయించిన కార్పొరేటర్ సతీష్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఆలయ ప్రతినిధులు

మూసాపేట: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ప్రభాకర్‌రెడ్డినగర్‌లో హనుమాన్ దేవాలయం నిర్మిస్తున్నందుకు అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌ని కలిసి దేవాలయానికి శ్లాబ్ వేయించమని కోరారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ దేవాలయాల అభివృద్ధికి తాను ఎప్పటికీ ముందుంటానని శ్లాబ్ ఖర్చులు తానే భరిస్తానని హామీ ఇచ్చారు. సోమవారం శ్లాబ్ పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ను అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాగర్, రామ్‌రెడ్డి, దత్తు, బాఖీ, విష్ణు ముదిరాజ్, రాజ్‌కుమార్, మహేందర్, చాంద్, కన్నయ్య, సుధాకర్‌రెడ్డి, రాజు, రాములు, సాయికిరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరాభ్యాస మహోత్సవం


కేపీహెచ్‌బీలోని రవీంద్రభారతిలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ, 3వ ఫేజ్‌లోని రవీంద్రభారతి ఉన్నత పాఠశాలలో సోమవారం అక్షరాభ్యాస మహోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా సరస్వతి పూజ చేశారు. అనంతరం చిన్నారులచే అక్షరభ్యాసం చేయించారు. సరస్వతి పూజలో పాల్గొన్నందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శిరీష కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలి


ఏఈ దినేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న నలమాల్పు అంజిరెడ్డి

మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్ ఎంసీహెచ్‌ఎస్ ప్రహరీ వెనుక గేటు సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మను మార్చాలని సోమవారం విద్యుత్‌శాఖ ఎర్రగడ్డ ఏఈ దినేష్‌కు ఎంసీహెచ్‌ఎస్ మాజీ అధ్యక్షుడు నల్లమాల్పు అంజిరెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ తాము వినతిపత్రం అందించిన వెంటనే స్పందించి ఏఈ దినేష్ సంఘటనా స్థలానికి వచ్చి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అనుమతి రాగానే ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మారుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అధికారులను కలిసిన వారిలో వివి సుబ్బారావు ఉన్నారు.

రాంగ్ రూట్‌లో వెళ్లి వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీకాలనీ: హెల్మెట్ ధరించకుండా, రాంగ్‌రూట్‌లో వెళ్లడంతో ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన సంఘటనలో ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ నుంచి లింగంపల్లి ఆర్టీసీ బస్సు (ఏపీ25 జెడ్ 3620) వెళ్తోంది. హైదర్‌నగర్ ప్రాంతంలోని పిల్లర్ నంబర్ 658 వద్ద హోండా యాక్టివా (ఏపీ 25 జెడ్ 3620)పై రాంగ్ రూట్‌లో వెళ్లి మృతి చెందాడు. తీవ్ర గాయాలైన అతడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ● వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని సూచన
● ఎంటమాలజీ సిబ్బంది దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశం


మూసాపేట కమ్యూనిటీహాల్‌లో అధికారులతో జరిగిన సమావేశంలో ఫిర్యాదులు స్వీకరిస్తూ..


నాలా పనులను అధికారులతో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

మోతీనగర్: రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. మూసాపేట డివిజన్‌లోని శక్తినగర్‌లోని పార్కు కమ్యూనిటీహాల్, రామారావునగర్ కాలనీ నుంచి స్నేహపురి కాలనీకి అనుసంధానంగా ఉన్న నాలా పనులను స్థానిక మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మోతీనగర్‌లోని వార్డు కార్యాలయంలో స్థానికులు కాలనీ అసోసియేషన్ల అధ్యక్షుల ఫిర్యాదులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్వీకరించారు.

◆ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శక్తినగర్‌లోని కమ్యూనిటీహాల్ పార్కులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండాలన్నారు. అదే విధంగా స్నేహపురికాలనీ నాలా పనుల్లో జాప్యం జరగటం ద్వారా రానున్న వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. డివిజన్‌లోని ఎక్కువకాలనీల్లో డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీటి నివారణకు ఎంటమాలజీ సిబ్బంది నిత్యం దోమల మందు పిచికారి చేయాలని ఆదేశించారు.

◆ డివిజన్‌లోని జరుగే పనులకు నిధులను జిల్లా మంత్రులను కలిసి తీసుకొస్తానని తెలిపారు. అధికారులు ఎలాంటి జాప్యం జరగకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీ రమేష్, డీఈ శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు, మాజీ కౌన్సిలర్ సీహెచ్. సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నాగుల సత్యం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కాలనీ అసోసియేషన్ల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు సమీక్షా సమావేశం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం 9గంటలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణల ఆధ్వర్యంలో అన్ని విభాగాల శాఖల అధికారులతో సమీక్షా, సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి కాలనీ అసోసియేషన్, బస్తీ అసోసియేషన్ నాయకులు, అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొని తమ సమస్యలను అసోసియేషన్ లెటర్ హెడ్‌పై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

యువత క్రీడలు, వ్యాయామంపై శ్రద్ధ చూపాలి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి బాలకృష్ణనగర్ సీజేఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వీ1 స్పోర్ట్స్ కేఫ్‌లను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు దేవానంద్, వెంకటేష్ ఎమ్మెల్యే, కార్పొరేటర్లను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రికెట్‌లో భారత్ ప్రపంచ కప్‌ను గెలుచుకున్న తర్వాత యువకులందరూ హైదరాబాద్‌లో ఘనంగా వేడుకలు చేసుకున్నారని అన్నారు. ఆటల ఆడటం ద్వారా ఒకవైపు ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఇటువంటి మంచి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు సంతోష్, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


బాలకృష్ణ నగర్‌లో వీ1 స్పోర్ట్స్ కేఫ్‌ను ప్రారంభించి క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు


వేంకటేశ్వరస్వామి ఊరేగింపు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకలనీ టెంపుల్ బస్‌స్టాండ్ వద్ద ఉన్న వేంకటేశ్వరస్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6గంటలకు స్వామివారికి సుందర సర్వాభరణ అలంకారం, అమ్మవార్లకు సర్వాభరణ అలంకారం, శ్రీప్రసన్న ఆంజనేయస్వామికి నూతన వస్త్ర సహిత సర్వాభరణాలతో అలంకరించారు. సాయంత్రం 6గంటలకు తెప్పోత్సవం, స్వామివారి ఊరేగింపు కనుల పండువగా జరిగింది. 7గంటలకు ధ్వజావరోహణం, పవళింపు సేవ నిర్వహించారు.


హోమం పూజలో భక్తులు